## క్లుప్తంగా

### ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 వేల అందజేత



ప్రతినిధులకు చెక్ అందిస్తున్న రామఅప్పారావు

**అగనంపూడి:** జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి నిర్వాసితకాలనీ పెదమడకలో సీతారామాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి సమాచార హక్కు చట్టం కార్యకర్త వట్టా రామ అప్పారావు గ్రామ కమిటీ ప్రతినిధులకు రూ.10 వేల చెక్ అందించారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ విందుల నారాయణరావు మాట్లాడుతూ పుణ్య కార్యానికి రామ అప్పారావు రెండు సార్లు సాయం అందించడం అభినందనీయమన్నారు. సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీలా గజేంద్రరావు, మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, కొలిపాక అప్పారావు, దానబాల బుజ్జి, విందుల రాము, కరణం సన్ని, విందుల బుజ్జి పాల్గొన్నారు.

### ఉత్సాహంగా ఒడిస్సీ లిటరరీ ఫెస్ట్



లిటరరీ ఫెస్ట్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న అతిథులు

**ఉక్కునగరం:** స్థానిక సృష్టి వరల్డ్ పాఠశాలలో శనివారం లిటరరీ ఫెస్ట్ ఉత్సాహంగా జరిగింది. గ్లోబల్ వార్మింగ్‌పై 8వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్, పంజాబీ సంప్రదాయాలను మిళితం చేసిన జానపద ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఐక్యరాజ్య సమితి నమూనా ప్రదర్శన వివిధ దేశాల దౌత్యవేత్తలను కళ్ల ముందు నిలబెట్టింది. బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.వి. సూర్యనారాయణ, నేవీ చిల్డ్రన్ స్కూల్ ప్రిన్సిపాల్ పారుల్ కుమార్, కథకులు ఎం. సీతా శ్రీనివాస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ భద్రతా విభాగాధిపతి గాయత్రి భైరి, ప్రొడక్షన్ విభాగాధిపతి సురభి , పాఠశాల డైరెక్టర్ పి. సుశీలారాణి, ఈడీ డాక్టర్ మేఘన, ప్రిన్సిపాల్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.


### పాసుల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోండి



స్టీల్‌ప్లాంట్ సీజీఎం మొహంతికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**ఉక్కునగరం:** స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల గేటు పాసులు మార్చాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఉక్కు కార్మిక సంఘాల నాయకులు కోరారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు శనివారం స్టీల్‌ప్లాంట్ సీజీఎం (వర్క్స్) రంజన్ మొహంతిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మిక సంఘాలకు తెలియకుండా యాజమాన్యం తీసుకునే నిర్ణయాలు ప్లాంట్ మనుగడకు ప్రమాదకరమన్నారు. పాసుల మార్పు చేయాలనే యోచనను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కె.ఎస్.ఎన్. రావు, రమణమూర్తి, వై.టి. దాస్, శ్రీనివాసరాజు, పి.వి. నగేష్, మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

### అనాథాశ్రమంలో అన్నసమారాధన



వడ్డన చేస్తున్న దాతలు

**అక్కిరెడ్డిపాలెం:** అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ స్వర్గీయ సంద్రాన రమణమ్మ 5వ వర్ధంతి సందర్భంగా శనివారం అనాథ పిల్లలకు అన్నసమారాధన చేశారు. రమణమ్మ కుమారులు సంద్రాన శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నగర ప్రధానకార్యదర్శి సంద్రాన నూకరాజు ఆధ్వర్యంలో గాజువాకలోని డిసైర్ చిల్డ్రన్ సొసైటీలో అనాథ బాలురకు అన్నసమారాధన చేసి పండ్లు పంచారు. కార్యక్రమంలో గుడివాడ అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఆ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. పదుల సంఖ్యలో ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలు ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ లారీలు వస్తాయి. అయితే వాటిని ఇష్టానుసారం పార్కింగ్ చేయడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. చీకట్లో వాటిని గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. పోలీసులు కూడా అప్పడప్పుడూ హడావుడి చేసి వదిలేయడంతో **పరిస్థితి మొదటికి వస్తోంది.**



అక్కిరెడ్డిపాలెం వైపు సర్వీసు రోడ్డును ఆక్రమించి లారీల పార్కింగ్

# అంతా మా ఇష్టం!

- ఇష్టానుసారంగా లారీల పార్కింగ్
- చీకటిపడితే బస్టాప్‌నూ వదలని వైనం
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- తూతూ మంత్రంగా పోలీసుల చర్యలు

**అక్కిరెడ్డిపాలెం:** లారీలను అస్తవ్యస్తంగా పార్కింగ్ చేస్తుండడంతో పలువురు వాహనచోదకులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. అక్కిరెడ్డిపాలెం నుంచి షీలానగర్ పెట్రోల్ బంక్ వరకు లారీలను సర్వీసు రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు ఉంచేయడంతో వాహన చోదకులు పడే అవస్థలు అంతా ఇంతా కాదు. నాతయ్యపాలెంలో ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలు ఉన్నాయి. వీరు బుక్ చేసిన లారీలు లోడ్‌తో వచ్చి సర్వీసు రోడ్డుపై ఉదయం వరకు నిలిపివేస్తున్నారు. ఈ సమయంలో ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉండకపోవడంతో స్థానికులు, కార్లు, ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించే వారు ఇబ్బంది పడుతున్నారు. లారీలను అడ్డు తొలగించాలని అడిగితే దాడులు చేస్తున్నారు. మరో వైపు రాత్రివేళ లారీలను గుర్తించలేక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.



చీకటి పడిన తర్వాత అక్కిరెడ్డిపాలెం బస్ స్టాప్‌ను ఆక్రమించి నిలిపిన లారీలు

**చీకటి పడితే..**

**ఇది ఒక ఎత్తయితే** చీకటి పడితే చాలు **లారీలు గాజువాక** వైపు వెళ్లే అక్కిరెడ్డి**పాలెం బస్** స్టాప్‌ను పూర్తిగా **ఆక్రమించే**స్తున్నారు. గాజు**వాక,** సింధియా, కూర్మన్న**పాలెం,** స్టీల్‌ప్లాంట్, **దువ్వాడ** తదితర ప్రాంతాలవైపు వెళ్లే ప్రయాణికులు బస్ స్టాప్‌లో నిలబడినా బస్‌లు కనిపించని **పరిస్థితి.** లారీలు అడ్డుగా **ఉండడం**తో బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారు.దీంతో **ప్రయాణికులు** నిర్ణీత సమయంలో **గమ్యం చేరుకోలే**క పోతున్నారు. ఆవే**దన వ్యక్తం చేస్తు**న్నారు. లారీల అస్తవ్యస్త పార్కింగ్‌పై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి కట్టడి చేయాలని వాహనచోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.

### బస్ స్టాప్‌కు అడ్డంగా లారీలు



దువ్వాడకు వెళ్లేందుకు రాత్రి సమయంలో అక్కిరెడ్డిపాలెం బస్ స్టాప్‌లో వేచి ఉండేందుకు అవకాశం లేదు. లారీలను అడ్డంగా ఉంచేయడంతో బస్సులు వస్తున్నాయా లేదా అన్నది తెలియడం లేదు. బస్‌స్టాప్ ఎదురుగా హైవే డివైడర్‌పై వేచి ఉండాల్సిన పరిస్థితి. అయినా ఒక్కొక్కసారి బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారు.దీంతో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి బస్టాప్‌నకు దగ్గరగా లారీలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలి.

**– రేవతి,** అక్కిరెడ్డిపాలెం

### లారీల పార్కింగ్‌కు అడ్డాగా సర్వీసు రోడ్డు



షీలానగర్ పెట్రోల్ బంక్ తర్వాత నుంచి నాతయ్యపాలెం పంప్ హౌస్ వరకు ఉదయం సమయంలో లారీలు పూర్తిగా రోడ్డును ఆక్రమించేస్తున్నాయి. ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలు అధికంగా ఉండడంతో కార్యాలయాలకు ఎదురుగా రోడ్డుపై లారీలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించాలి.

**– గోపిశెట్టి సన్యాసిరావు,** నాతయ్యపాలెం

### చర్యలు తీసుకుంటాం

షీలానగర్ పెట్రోల్ బంక్ వైపు నుంచి గాజువాక వెళ్లే రోడ్‌లో లారీల పార్కింగ్‌పై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నాం. రాత్రి, వేకువ జాము సమయాల్లో కూడా ఇక నుంచి పెట్రోలింగ్ నిర్వహించి రోడ్డుపై పార్కింగ్ చేసే లారీలను తొలగించే ప్రక్రియ చేపడతాం. వాహన చోదకులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. ట్రాన్స్‌పోర్టు యాజమాన్యాలకు కూడా అవగాహన కల్పిస్తాం.

**– కోటేశ్వరరావు,** ట్రాఫిక్ సీఐ,గాజువాక

# వైభవంగా భీష్మఏకాదశి పూజలు



ఎస్టీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో బారులు తీరిన భక్తులు

**అక్కిరెడ్డిపాలెం:** భీష్మఏకాదశిని పురస్కరించుకొని శనివారం ప్రసన్నగిరిపై కొలువైయున్న బాల వినాయక స్వామి, దాసాంజనేయస్వామి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించా రు. పద్మావతి ఆండాళ్ సమేత శ్రీనివాస కల్యాణం నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు విశేషంగా పాల్గొన్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

➠ షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో వేంకటేశ్వరునికి వేకువ జాము నుంచే సుప్రభాత సేవ, తోమాల సేవ నిర్వ హించారు. స్వామిని దర్శించుకోవడానికి భక్తు లు పోటెత్తారు. తిరుమల బాలాజీ దివ్య క్షేత్రం ట్రస్ట్ ప్రతినిధులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**సింహాద్రి అప్పన్న ఆలయంలో...**

**కూర్మన్నపాలెం:** జీవీఎంసీ 87 వార్డులోని సింహాద్రి అప్పన్న ఆలయంలో నిర్వహించిన పూజల్లో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సత్యనారాయణ స్వామి వ్రతంలో వడ్లపూడి తదితర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు. మార్పు దానయ్య,దుగ్గపు నర్సునాయుడు,కోమటి రమాదేవి, చామల్ల విభీషణరావు,అరంగి రజనీ,రమణ,సుజాత,నిలోతి అన్నపూర్ణమ్మ, మీనాక్షి,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న కోమటి శ్రీనివాసరావు తదితరులు

**వైభవంగా భీష్మ ఏకాదశి పూజలు**

**పెదగంట్యాడ:** జీవీఎంసీ 74వ వార్డు పరిధి సిద్దేశ్వరంలోని రామాలయంలో భీష్మ ఏకాదశి పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



సీతారాములకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి



బాలా వినాయకునికి సహస్ర దూర్వార్చన పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### రాజ్యాంగాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత

**ఉక్కునగరం:** భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత అని ఏయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రియాంక అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ప్రసంగించారు. సుమారు 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రూపకల్ప చేశారన్నారు. దీనిలో డాక్టర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఇచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుంటేనే దాని ఫలితాలు ప్రజలకు వస్తాయన్నారు. స్టీల్‌ప్లాంట్ మాజీ జీఎం కంచర్ల సంజీవరావు మాట్లాడుతూ వేల సంవత్సరాలు వివక్షకు గురైన ప్రజలకు రాజ్యాంగం ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. రాజ్యాంగం వల్లే దళిత, గిరిజన, అణగారిన వర్గాల ప్రజలు తలెత్తుకుని జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వివిధ అసోసియేషన్ల నాయకులు ఎం. కృష్ణారావు, శ్రీనివాసరావు, కె.వి. రత్నం, చిరంజీవి, వై.టి. దాస్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న స్టీల్‌ప్లాంట్ మాజీ జనరల్ మేనేజర్ సంజీవరావు

### హయ్యర్ పెన్షన్ డిమాండ్ లెటర్ల జారీ ప్రారంభం

**ఉక్కునగరం:** స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు చెందిన హయ్యర్ పెన్షన్‌పై మరో ముందడుగు పడింది. స్టీల్‌ప్లాంట్ ఎగ్జెంప్టెడ్ ట్రస్ట్ నిబంధనలు హయ్యర్ పెన్షన్‌కు అనుగుణంగా ఉన్నాయని మూడు రోజుల కిందట ప్రావిడెంట్ ఫండ్ అధికారులు తెలిపిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం స్టీల్‌ప్లాంట్‌కు చెందిన సుమారు 480 మంది ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అందులో వారు కట్టాల్సిన నగదును పొందుపరిచారు. అదే లింక్‌లో పెన్షన్ క్యాలిక్యులేటర్‌ను కూడా అందుబాటులో ఉంచారు. ఉద్యోగులు తమకు ఎంతో పెన్షన్ వస్తుందో ఆ లింక్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది. ఉద్యోగులకు ఎంప్లాయి నంబర్ వారీగా డిమాండ్ లెటర్లు పంపుతున్నట్టు తెలుస్తోం. సోమవారం నుంచి మిగిలిన వారికి కూడా డిమాండ్ లెటర్లు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. హయ్యర్ పెన్షన్‌కు దరఖాస్తు చేసిన ఉద్యోగులు అంతా ఈపీఎఫ్‌వో వెబ్‌సైట్‌లో హయ్యర్ పెన్షన్ స్టేటస్‌లో తనిఖీ చేసి వారికి తమ డిమాండ్ లెటర్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

### బీజేపీ నాయకుల సంబరాలు

**గాజువాక:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం ఆ పార్టీ గాజువాక నాయకులు సంబరాలు చేసుకున్నారు. పాతకర్ణవానిపాలెంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ ఢిల్లీలో బీజేపీ గెలుపు చారిత్రాత్మకమన్నారు. నాయకులు బాటా శ్రీనివాస్, రోహిణి, ఎల్లాజీరావు, సత్యారావు పాల్గొన్నారు.



సంబరాల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు


### విదేశీ ఉన్నత విద్యకు డిమాండ్



కార్పొరేట్ రిలేషన్స్ సీఈవో సతీష్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాళ్లు సుధాకర్, శ్రీనివాస్

**అగనంపూడి:** విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనే ఉత్సాహం, ఉత్సుకత విద్యార్థుల్లో పెరుగుతుందని కార్పొరేటర్ రిలేషన్స్ సీఈవో సతీష్‌కుమార్ అన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగం కూడా ప్రపంచీకరణ వైపు అడుగులు వేస్తుండడంతో విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. అందువల్లే విదేశీ విద్యా అవకాశాలు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లో, పీహెచ్‌డీ అవకాశాలు, అడ్మిషన్ల గురించి వివరించడం కోసం ఈ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఓక్స్ ఓవర్సీస్ ప్రతినిధి ఎస్ఎం షరీఫ్, విజ్ఞాన్ ఇంజినీరింగ్, ఫార్మా కళాశాలల ప్రిన్సిపాళ్లు జె.సుధాకర్, వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### లైట్లు ఉన్నా.. అంధకారం!



చెట్లకొమ్మల మధ్యలో విద్యుత్ వెలుగులు

**కూర్మన్నపాలెం:** ఆ మార్గంలో వీధిలైట్లు ఉన్నా ప్రయోజనం లేదు. దీని వల్ల వాహనచోదకులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వడ్లపూడి జాతీయ రహదారి నుంచి కణితి గాంధీబొమ్మ వరకు డబుల్ రోడ్డు ఉంది. అయితే డివైడర్‌పై ఎదిగిన చెట్లు లైట్ల కాంతిని అడ్డేస్తున్నాయి.దీంతో రాత్రి వేళ ప్రయాణించే వారికి అసౌకర్యంగా మారింది. ప్రధాన రహదారి కావడంతో ఆటోనగర్ పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు, ఇతర కార్మికులు నిత్యం రాకపోకలు సాగిస్తారు. అలాంటి మార్గంలో కొమ్మల వల్ల అంధాకారం ఏర్పడడంతో తరచూ ప్రమాదాలు సంభవించి పలువురు గాయాలపాలవుతున్నారు. సమస్యపై జీవీఎంసీ అధికారులు దృష్టి సారించి విద్యుత్ దీపాల కాంతికి ఆటంకంగా నిలుస్తున్న చెట్ల కొమ్మలు తొలగించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు దానప్పలు తదితరులు కోరారు.

## ఘనంగా షిర్డీ సాయి సేవా మందిరం వార్షికోత్సవం



బాబాకు అభిషేకం చేస్తున్న అతిథులు

**అగనంపూడి:** జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడిలోని షిర్డీసాయి సేవా మందిరం 25వ వార్షికోత్సవం ఘనంగా జరిపించారు. ఉదయం ఐదు గంటలకు కాగడ హారతితో ఉత్సవాలు ప్రారంభించారు. తర్వాత నూతన వస్త్రాలంకరణ, విఘ్నేశ్వర పూజ, పుణ్యావచనం, పంచగవ్య ఆరాధన వంటి పుణ్య కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు పల్లం రాజు శర్మ, సుబ్రహ్మణ్య శర్మ, సునీల్ శర్మ, పవన్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. అనంతరం శ్రీ నృత్య కళాంజలి అకాడమీ ప్రతినిధులు పైడా రమణమ్మ, సూర్యక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. అతిథిగా హాజరైన విశాఖ వాకర్స్ క్లబ్ ప్రతినిధి, విశ్రాంత పోలీస్ అధికారి ప్రసాదరావు విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు పి.సత్యనారాయణ, పడాల అరుణ్, జి.రవికుమార్, శ్రీకాంత్, దొరబాబుతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ కొయ్య రమణారెడ్డి, ధర్మాల వ్యాసశర్మ, పి.గోవిందరావు, రామకృష్ణ, టోపీరాజు, కిషోర్‌రాజు, కె. అరుణ, డి.సత్యలక్ష్మి, ఆర్.సత్యశ్రీదేవి, లీలావతి పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న నృత్య కళాంజలి అకాడమీ చిన్నారులు

## కమనీయం.. వెంకన్న కల్యాణం

**పెదగంట్యాడ:** జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్‌లో వెంకటాద్రిపై కొలువుదీరిన కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు తిప్పల వెంకటరమణారెడ్డి, అన్నపూర్ణ ఆధ్వర్యంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. శనివారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కల్యాణం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని కనులారా వీక్షించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 9న ఆదివారం స్వామి వారికి తిరువీధి ఉత్సవం, 10న సోమవారం వైదిక సదస్సు, 11న మంగళవారం హోమాలు, 12న బుధవారం మాఘ పౌర్ణమి పురస్కరించుకుని పుష్పయాగం, చక్రస్నానం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పూజల్లో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ధర్మకర్తలు తిప్పల వెంకటరమణారెడ్డి, అన్నపూర్ణ కోరారు.



మాంగల్యధారణ ఘట్టాన్ని భక్తులకు చూపిస్తున్న అర్చకులు

### 11 నుంచి మాఘపౌర్ణమి తీర్థ మహోత్సవాలు

**పెదగంట్యాడ:** ఈ నెల 11 నుంచి 12 వరకూ పాత గంగవరంలో వేంచేసియున్న మహాలక్ష్మి మాధవస్వామి మాఘ పౌర్ణమి తీర్థ మహోత్సవాలు నిర్వహించనున్నామని గంగవరం గ్రామ పెద్దలు, సీడబ్ల్యూసీ కమిటీ ప్రతినిధులు,ఆలయ కమిటీ ప్రతినిధులు గరికిన అప్పలరాజు, బోడిపల్లి మునలయ్య, పల్లేటి దేముడు తెలిపారు. ఈ నెల 11 మంగళవారం రాత్రి జన జాగరణ ఉంటుందని చెప్పారు. జాగరణను పురస్కరించుకుని 11న రాత్రి రోషనల్ లాల్ ఆర్కెస్ట్రా, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే మరుసటి రోజు ఉదయం బుధవారం సముద్ర స్నానాలు ఆచరించనున్నారని తెలిపారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.



మహాలక్ష్మి మాధవస్వామి

### వసుధ ఫౌండేషన్ చైర్మన్‌కు ఘన సత్కారం

**గాజువాక:** ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో ఒక సేవ చేయడం ద్వారా ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచి ఉంటారని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ మంతెన వెంకటరామరాజు అన్నారు. విశాఖ జిల్లా మానవత సంస్థల ఆధ్వర్యంలో శనివారం వెంకట రామరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలన్న ఆలోచనతో స్థాపించిన ఈ సంస్థ ద్వారా నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. తమ ఇద్దరు కుమారులతో సమానంగా వసుధ ఫౌండేషన్‌కు ఆస్తిలో సగ భాగం కేటాయించామన్నారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దే కార్యక్రమాన్ని తాము ఒక ఉద్యమంగా తీసుకెళ్తామన్నారు. ఈ ఉద్యమంలో తమతోపాటు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మానవతా సంస్థల గాజువాక చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు, ప్రతినిధులు కాశీ విశ్వనాథ రాజు, కటారి మురళీకృష్ణరాజు, సుంకర నారాయణ ప్రసాద్, ఎంఎల్‌కేఎస్ అచ్యుతరావు, బలివాడ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



వెంకటరామరాజు దంపతులను సత్కరిస్తున్న మానవత సంస్థ ప్రతినిధులు

### ఉక్కు ఆస్పత్రిలో విజిటింగ్ స్పెషలిస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఉక్కునగరం:** ఉక్కు జనరల్ ఆస్పత్రిలో విజిటింగ్ స్పెషలిస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆస్పత్రిలో ఇద్దరి జనరల్ మెడిసిన్ వైద్యులను నియమించనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 19లోగా జీఎం (మెడికల్), ఉక్కు జనరల్ ఆస్పత్రికి దరఖాస్తులు పంపాలని తెలిపారు. పూర్తి వివరాలకు వైజాగ్ స్టీల్ డాట్ కామ్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.